# నివాస్ న్యూస్

## తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 467 ఎడిటర్ : బజ్జుర్ల శ్రీనివాస్, ప్రకాష్ జాదవ్,గురువారం.18.09.2025 పేజీలు :6 వెల : రూ.4



## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875

నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి


## జనసేన పార్టీ నాయకులకు, వీర మహిళలకు కార్యకర్తలకు ముఖ్య సమాచారం



**ఆంధ్రప్రదేశ్ నివాస్య సెప్టెంబర్ 17**

జనసేన నాయకులు , కార్యకర్తలు ప్రజల సమస్యల కోసం ప్రభుత్వ కార్యాలయకు వెళ్లి ఏ అధికారులను అయినా సంప్రదించండి. సచ్చివాలయాలు , మున్సిపల్ ఆఫీస్ లు , ఎం ఆర్ ఓఆఫీస్ లు , పోలీస్ స్టేషన్ లు , ఎంపీడీవో ఆఫీస్ లు , ఆర్ డి ఓ. ఆఫీస్ లు , కలెక్టర్ ఆఫీస్ లు , యస్పి ఆఫీస్ లలో పనులు చేయించండి . టిడిపి వారు చెప్తే నే చేస్తాం అంటే ఆ అధికారి పై జనసేన కేంద్ర కార్యాలయానికి లేక రాయండి . జనసేనాని త్వరలో ఏమైనా మనకు అధికారులు తో ఇబ్బందులు ఎదురైతే స్వయంగా మొనటరింగ్ చేస్తారు . ఈ లోపు ఏమైనా అధికారులు తో ఇబ్బందిగా ఉంటే కేంద్ర కార్యాలయానికి లేకలు రాయండి . జనసేన వార్డు , గ్రామ , నియోజకవర్గ , జిల్లా , రాష్ట్ర స్థాయిలో బలపడాలి అంటే జనసేన నాయకులు,కార్యకర్తలు ప్రజలకి , ప్రభుత్వ అధికారులకి మధ్య అనుసంధానం కావాలి

## భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పర్యటించిన మంత్రి తుమ్మల ఎమ్మెల్యే జారె





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నివాస్ న్యూస్ సెప్టెంబర్ 17 భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పర్యటించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముందుగా జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు అధికారులతో కలిసి జెండా వందన కార్యక్రమం నిర్వహించి గౌరవవందనం స్వీకరించారు అనంతరం అశ్వారావుపేట నియోజకవర్గంలో స్థానిక శాసనసభ్యులు జారె ఆదినారాయణ తో ములకలపల్లి మండలం మంగపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు నిర్వహించిన మెగా హెల్త్ క్యాంపులో పాల్గొన్నారు అదేవిధంగా మూకమామిడి ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలను సందర్శించి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు దమ్మపేట మండలం గండుగులపల్లి ఏఖలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలను సందర్శించి నూతనంగా నిర్మించ తలపెట్టిన కాంపౌండ్ వాల్ స్టాఫ్ రూమ్స్ బాయ్స్ హాస్టల్ అదనపు తరగతి గదులకు శంకుస్థాపన చేశారు అదే పాఠశాలకు అడ్వాంట కంపెనీ వారు అందించిన కంప్యూటర్ ల్యాబ్ మినరల్ వాటర్ ప్లాంట్ ను ప్రారంభించి కంపెనీ యాజమాన్యాన్ని అభినందించారు పట్వారిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో టేబుల్ టెన్నిస్ యూనిట్ను ప్రారంభించారు అనంతరం స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ చేతుల మీదుగా అంగన్వాడీ టీచర్లకు నూతన వస్త్రాలు అందజేశారు

ఈ కార్యక్రమంలో భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ భద్రాచలం ఐటీడీఏ పీవో బి రాహుల్ జిల్లా ఎస్పీ రోహిత్ రాజు జిల్లా వైద్యాధికారిణి జయలక్ష్మి జిల్లా పరిపాలన అధికారి విద్యా చందన గారు జడ్పీ సీఈఓ నాగలక్ష్మి డీసీహెచ్ఓ రఘుబాబు డీఏఓ బాబురావు దమ్మపేట మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వాసం రాణి సొసైటీ చైర్మన్ యెల్లిన రాఘవరావు రెండు మండలాల అధ్యక్షులు ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు కాంగ్రెస్ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు..


## ఏపీలో ఆరోగ్య శ్రీ ఓపీడీ సేవల నిలిపివేత కొనసాగింపు



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 17**

చర్చల తర్వాతే సేవలు తిరిగి ప్రారంభిస్తామంటున్న ఆస్పత్రుల అసోసియేషన్ సి ఎఫ్ ఎం ఎస్ లో పెండింగ్‌లో ఉన్న రూ. 674 కోట్లు కలిపి మొత్తం రూ. 3,800 కోట్ల బకాయిలు త్వరలో బకాయిలు చెల్లిస్తామని ఆరోగ్యశ్రీ ట్రస్ట్ సీఈవో హామీ సీఎం సమక్షంలోనే సమావేశం జరగాలని పట్టుబట్టిన స్పెషాలిటీ ఆస్పత్రుల అసోసియేషన్

## విశాఖలో స్వస్థ్ నారీ-సశక్త్ పరివార్ అభియాన్




**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 17**

కార్యక్రమంలో పాల్గొన్న నిర్మలాసీతారామన్, చంద్రబాబు ఉప్పు, పంచదార, ఆయిల్ వాడకం తగ్గించాలి-చంద్రబాబు ఆరోగ్యం విషయంలో చిన్నచిన్న చిట్కాలు పాటించాలి-సీఎం మహిళల ఆరోగ్యం ప్రభుత్వ ప్రాధాన్యం-చంద్రబాబు సంజీవని పేరుతో సరికొత్త పథకానికి శ్రీకారం కార్పొరేట్ కంపెనీలను కూడా.. సంజీవనిలో భాగస్వామ్యం చేస్తున్నాం-చంద్రబాబు

## మహిళా హోమ్ మినిస్టర్ ఆ మహిళా ఆర్తనాదాలు కనిపించవా, వినిపించవా




**ప్రకాశం జిల్లా నివాస్ న్యూస్ సెప్టెంబర్ 17**

ప్రకాశం జిల్లా,తర్లుపాడు లో భార్యను తాళ్లతో కట్టేసి బెల్టుతో కొడుతూ, కాళ్లతో తన్నుతూ చిత్రహింసలకు గురిచేసిన భర్త. ఈ ఘటన ప్రకాశం తర్లుపాడు మండలంలో కలుజువ్వలపాడు ఎస్సీ కాలనీలో జరిగింది. భర్త ప్రియురాలు తీసిన వీడియో వైరల్. మహిళా పై దాడులు విషయంలో కనిపించిన కఠిన చర్యలు. ఒక్క సారి ఈ దృశ్యాలు చూడండి అంటూ ఏపీలో వైరల్ కామెంట్స్.

## సీఎం చంద్రబాబుని క్యాంపు కార్యాలయంలో కలిసిన టిటిడి చెర్మన్ బి ఆర్ నాయుడు



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 17**

బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను సీఎం చంద్రబాబుకు అందజేసిన టిటిడి చైర్మన్, ఈవో, అదనపు ఈవో సీఎం చంద్రబాబుకు ఆశీర్వచనం అందజేసిన టీటీడీ వేద పండితులు బ్రహ్మోత్సవాల సందర్భంగా తిరుమలలో చేపడుతున్న ఏర్పాట్లపై చైర్మన్ బిఆర్ నాయుడు తో మాట్లాడిన సీఎం చంద్రబాబు

## తెలంగాణ విమోచన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్.



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 17**

రజాకారులపై రైతుల సాయుధ పోరాటానికి చరిత్రలో ప్రత్యేక స్థానం నిజాం పాలనపై రైతుల పోరాటస్ఫూర్తి నేటి తరంలోనూ ఉంది ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్










# పేదోడి ఆరోగ్య, ఆర్థిక సమస్యలకు భరోసా

-సీఎం రిలీఫ్ ఫండ్ : నీలం మధు ముదిరాజ్.
-3.25 లక్షల విలువగల (సి ఎం ఆర్ ఎఫ్) చెక్కుల అందజేత.
-కాంగ్రెస్ ప్రజాప్రభుత్వంలో పేదల ఆరోగ్యం కోసం వేల కోట్లు ఖర్చు.



**పటాన్ చేరు: సెప్టెంబర్ 17 (నివాస్ న్యూస్ ప్రతినిధి)**

పేదోడికి సీఎం సహాయనిధి (సి ఎం ఆర్ ఎఫ్) ఆరోగ్య, ఆర్థిక భరోసా కల్పిస్తుందని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. బుధవారం చిట్కుల్ ఎన్ఎంఆర్ క్యాంపు కార్యాలయంలో పటాన్ చెరు నియోజకవర్గానికి చెందిన పలువురు లబ్ధిదారులు ఇస్నాపూర్ మున్సిపాలిటీ–తిప్పుగుడిసే సుజాత (60,000), కరణం మంజుల (60,000/–),తిప్పుగుడిసే నవీన్(30,000), చిట్కుల్ పరిధిలోని మన్నే వెంకటేష్ (60,000), బొల్లారం మున్సిపాలిటీ – రెడ్డి లక్ష్మణ్ రావు (60,000), గుమ్మడిదల మున్సిపాలిటీ – తుడుం రాజమ్మ (?55,000/–) మొత్తం ?3,25,000/– విలువగల (సి ఎం ఆర్ ఎఫ్) చెక్కులను ఆయన లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు (సి ఎం ఆర్ ఎఫ్) ఆర్థిక భరోసా కల్పిస్తుంది అని ఈ పథకం కోసం కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం వేల కోట్లు ఖర్చు చేస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు మరియు వారి కుటుంబీకులు, ఇస్నాపూర్ మాజీ సర్పంచ్, ఎంపీటీసీ గడ్డం శ్రీశైలం, బొల్లారం మాజీ కౌన్సిలర్ సుజాతమహేందర్ రెడ్డి, దానయ్య, ముత్తంగి అశోక్, తుడుం శ్రీనివాస్, గారెల మల్లేష్, మన్నె రఘు, భిక్షపతి రెడ్డి, గోపాల్, గారెల శ్రీనివాస్, దశరథ్, అనిల్, కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ



**బొల్లారం: సెప్టెంబర్ 17 (నివాస్ న్యూస్ ప్రతినిధి)**

తెలంగాణ విమోచన దిన సందర్భంగా సంగారెడ్డి జిల్లా బొల్లారం మున్సిపల్ కార్యాలయం ఆవరణలో భారతీయ జనతా పార్టీ మున్సిపల్ అధ్యక్షులు కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ.

# తెలంగాణ ప్రజలకు స్వేచ్ఛను కల్పించిన నాయకుడు, సర్దార్ వల్లభాయ్ పటేల

## ప్రధానోపాధ్యాయులు రవీందర్




నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం.మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఉప్పర్ పల్లి గ్రామం లో ఏర్పాటు చేసిన తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలలో ప్రధానోపాధ్యాయులు రవీందర్ జాతీయ పతాక ఆవిష్కరణ చేసి, అనంతరం తెలంగాణ చరిత్ర, సాయుధ పోరాటం, హైదరాబాద్ రాష్ట్ర చరిత్రను విద్యార్థులకు,గ్రామస్థులకు తెలియజేశారు. తెలంగాణ ప్రజలకు స్వేచ్ఛ ,స్వాతంత్రం కల్పించిన ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ అని ,అదేవిధంగా తెలంగాణ సాయుధ పోరాటం లో అశువులు బోసిన అమరుల త్యాగాలను కొనియాడారు. అనంతరం గ్రామ కార్యదర్శి విద్యార్థులచే స్వచ్ఛ ప్రతిజ్ఞ.చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సాయినాథ్, ఉపాధ్యాయులు పావని,జగదీష్, గ్రామ మాజీ సర్పంచ్ అంజప్ప, రవితేజ, తాయప్ప , ఈదెప్ప, శ్యాం, సాయిలు , గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు..

# ఘనంగా 78 వ తెలంగాణ విమోచన దినోత్సవం జరుపుకున్న జనసైనికులు డాక్టర్ మణికంఠ గౌడ్



నివాస్ న్యూస్ ప్రతినిధి. నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం జనసేనపార్టీ కార్యాలయం లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని మక్తల్ నియోజకవర్గం ఇంచార్జ్ డాక్టర్ మణికంఠ గౌడ్ మరియు జనసేన నాయకుల ఆద్వర్యం లో ఘనంగా జాతీయపతాక ఆవిష్కరణ జరుపుకున్నారు డాక్టర్ మణికంఠ గౌడ్ మాట్లాడుతూ భారతదేశంలో తెలంగాణ విలీనం ఆపరేషన్ పోలో పేరుతో భారతదేశ సైన్యం తో ఎలా విలీనం చేశారో వివరించారు తెలంగాణ విమోచన దినోత్సవం జరుపుకోవడమే కాకుండా తెలంగాణ అభివృద్ధి కోసం అందరూ కష్టపడి ఎన్నో పోరాటాలతో త్యాగాలతో తెచ్చుకున్న తెలంగాణ ను అంతే అభివృద్ధికి పాటు పడాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమం లో జనసేన పార్టీ నాయకులు రామన్ గౌడ్ బాలరాజ్ రెడ్డి భీమేష్ చిట్యాల శ్రీనివాస్ ఆంజనేయులు పరుశురాం పాల్గొన్నారు

# నరేంద్ర మోడీ పుట్టినరోజు సందర్భంగా అన్నదాన కార్యక్రమం -కేజీఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి.



**బొల్లారం: సెప్టెంబర్ 17 (నివాస్ న్యూస్ ప్రతినిధి)**

బొల్లారం మున్సిపల్ పరిధిలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పుట్టినరోజు సందర్భంగా బొల్లారం బీజేపీ పట్టణ అధ్యక్షుడు కేజీఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి అన్నదాన కార్యక్రమం, పండ్ల పంపిణీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రధాని మోడీ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని, భవిష్యత్తులో కూడా దేశానికి సేవ చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకుడు రవీందర్ రెడ్డి మేఘనా రెడ్డి శ్రీకాంత్ చారి అఖిల్ సురేందర్ మోహిత్ ప్రదీప్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్వస్థ నారీ శక్తివంత కుటుంబ అభియాన్ కార్యక్రమం

## -కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్.



**రామచంద్రపురం: సెప్టెంబర్ 17 (నివాస్ న్యూస్ ప్రతినిధి)**

ఈరోజు రామచంద్రపురం డివిజన్ శ్రీనివాస్ నగర్ కాలనీ సండే మార్కెట్ వద్ద ఉన్న మండల్ ప్రైమరీ హెల్త్ సెంటర్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వస్థ నారీ శక్తివంత కుటుంబ అభియాన్ అనే నినాదంతో ఆరోగ్య మహిళా శక్తివంతమైన కుటుంబం కార్యక్రాన్ని ఈరోజు స్థానిక రామచంద్రపురం కార్పొరేటర్,జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు బూరుగడ్డ పుష్పనగేష్ హాస్పిటల్ డాక్టర్ కల్పన, వారి సిబ్బందితో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఈనెల 17-09-2025 నుంచి 02-10-2025 వరకు మహిళలకు ఉచితంగా వైద్య ఆరోగ్య సేవలు అందించడం,ఆరోగ్యకరమైన జీవనశైలి నిర్వహణ,ఆరోగ్య సేవలు సులభంగా అందేలా చూడడం,అలాగే ఆరోగ్య మహిళా,శక్తివంతమైన కుటుంబం,ఇదే వికసిత ఆధారం అని తెలిపారు.మహిళల ఆరోగ్య సంరక్షణ,గర్భిణీ స్త్రీలు,బాలింతలు,యువతులలో రోగ నిర్ధారణ,పోషకాహార లోపం నివారణ,అనీమియా తగ్గింపు,శానిటేషన్, మెన్స్ట్రువల్ హైజీన్ పై అవగాహన,ఆరోగ్య సేవలకు అందుబాటు పెంపు,మహిళ ఆరోగ్యమే కుటుంబ బలం ఆరోగ్యవంతమైన తల్లి,ఆరోగ్యవంతమైన పిల్లలు కుటుంబం,సమాజం శక్తివంతం కావడమే లక్ష్యం.

# కురవి మండల తాసిల్దార్‌కు వినతి పత్రం అందజేసిన యువ రైతులు..,

- యూరియా పంపిణీలో అవకతవకలు - అర్హులైన రైతులకు నష్టం.
- రూ.266కే ఇవ్వాల్సిన యూరియాను రూ.300 వసూలు - యువ రైతుల ఆగ్రహం.
- ఒకరికి ఐదు బస్తాలు - మరొకరికి ఒక్క బస్తా కూడా రాక నిరసన.
- "అధికారుల నిర్లక్ష్యం, అవినీతి రైతు బతుకును దెబ్బతీస్తుంది.
- యువ రైతులు బేతమల్ల సహదేవ్, బానోత్ దేవేందర్, కొల్లూరి గణేష్.



కురవి, సెప్టెంబర్ 17 (నివాస్ న్యూస్) :మండలంలో యూరియా పంపిణీ అవకతవకలపై కురవి మండల తాసిల్దార్ కార్యాలయంలో యువ రైతులు బేతమల సహదేవ్, బానోత్ దేవేందర్, గణేష్ లు ఆగ్రహం వ్యక్తం చేస్తూ తహసీల్దార్ కు వినతి పత్రం అందజేశారు. కురవి మండలంలోని నేరడ, కురవి, గుండ్రాతి మడుగు సొసైటీ లలో రైతులకు యూరియా పంపిణిలో అధికారులు ఇష్టారాజ్యంగా నిబంధనలకు విరుద్ధంగా అవకతవకలకు పాల్పడ్డారని సమగ్ర విచారణ జరుపాలని తహసీల్దార్ కు వివరించారు. స్పందించిన కురవి తహసీల్దార్ సమగ్ర విచారణ జరుపుతానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా యువరైతులు మాట్లాడుతూ.., ప్రభుత్వం సబ్సిడీ ధరకు అందించాల్సిన యూరియా బస్తాలు కొంతమంది అధికారుల నిర్లక్ష్యం, అవినీతి కారణంగా అర్హులైన వారికి చేరడం లేదని తీవ్ర ఆరోపణలు చేశారు. భూమి పరిమాణం, సాగు పంటల ఆధారంగా సరైన కేటాయింపులు జరగకపో వడంతో కొంతమంది రైతులకు ఒక్క బస్తా కూడా దొరకకుం డాపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. "సబ్సిడీ పేరుతో ప్రభుత్వం ఇచ్చే సాయం రైతులకు చేరకపోవడం దురదృష్టకరమని, నేరడ, కురవి సొసైటీ లో ఒకే వ్యక్తికి ఐదు బస్తాల వరకు ఇవ్వడం, ఇంకొంతమందిని పూర్తిగా విస్మరించడం జరిగింది. ధర విషయంలో కూడా రైతులను మోసం చేశారు. రూ.266కే ఇవ్వాల్సిన యూరియాను "చిల్లర" లేదు అంటూ రూ.300 వసూలు చేస్తున్నారని రైతులు ఆరోపించారు. "రైతు బతుకుతో ఇలా ఆటలాడటం అసహనం కలిగిస్తోంది. చిల్లర లేదంటూ రూ.34 అదనంగా వసూలు చేయడం స్పష్టమైన దోపిడీ. ఈ అన్యాయంపై వెంటనే విచారణ జరిపి, అదనంగా వసూలు చేసిన డబ్బును రైతులకు తిరిగి చెల్లించాలి" అని హెచ్చరించారు. రైతు కోసం ప్రభుత్వం ఇస్తున్న ప్రతి రూపాయి రైతు చేతికి చేరాలి. అధికారులు, సొసైటీ సభ్యులు కలసి ఇలా రైతులను మోసం చేయడం సరికాదన్నారు. రైతుల పంట వివరాలు మండల వ్యవసాయ అధికారుల దగ్గరలేవా ఇష్టం వచ్చినట్లుగా ఆన్లైన్ రావడం లేదనే షాక్ లతో రైతుల (తంబు) వేలిముద్ర, భూమి పత్రాలు లేకుండా టోకెన్లతో ఇష్టారాజ్యంగా యూరియా పంపిణి చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. మండల వ్యవసాయ అధికారులు తమకు దగ్గర ఉన్న రైతులకు మూడు నుండి ఐదు బస్తాలు ఇచ్చారని ఆరోపణలు వస్తున్నాయని, అలాగే ప్రభుత్వం సబ్సిడీ ద్వారా పెసరా, కంది తదితర విత్తనాల పంపిణిలో అవకతకలు జరిగాయని సమగ్ర విచారణ జరిపించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పూర్తి అదారాలతో కోర్టును

# పుట్టినరోజు వేడుకలకు దూరంగా ఎమ్మెల్యే జిఎంఆర్

-వేడుకలు నిర్వహించ వద్దని కార్యకర్తలకు, అభిమానులకు విజ్ఞప్తి.
-నియోజకవర్గ అభివృద్ధిని కాంక్షిస్తూ భగవంతుడిని ప్రార్థించండి.
-పుట్టిన రోజున సన్నిహితులతో కలిసి తిరుమల పర్యటన.

పటాన్ చేరు: సెప్టెంబర్ 17 (నివాస్ న్యూస్ ప్రతినిధి)

ఈ ఏడాది తన పుట్టినరోజు వేడుకలు నిర్వహించుకోవడంలేదని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి గారు ప్రకటనలో తెలిపారు. తన పెద్ద కుమారుడు దివంగత గూడెం విష్ణువర్ధన్ రెడ్డి మరణం అనంతరం పుట్టినరోజు వేడుకలు నిర్వహించుకోవద్దని నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు. ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 19న ఎమ్మెల్యే జిఎంఆర్ జన్మదిన వేడుకలను ఆయన అభిమానులు, కార్యకర్తలు నియోజకవర్గం ఘనంగా నిర్వహిస్తూ ఉంటారు. ఈ నేపథ్యంలో నియోజకవర్గం వ్యాప్తంగా ఎటువంటి వేడుకలు నిర్వహించవద్దని.. ఫ్లెక్సీలు ఏర్పాటు చేయవద్దని కోరారు. కుల మతాలకు అతీతంగా.. నియోజకవర్గ అభివృద్ధి కోసం భగవంతుని ప్రార్థించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. తన పుట్టినరోజున సన్నిహితులతో కలిసి తిరుమల వెంకటేశ్వర స్వామిని దర్శించుకోనున్నట్లు ఆయన తెలిపారు. నియోజకవర్గ ప్రజల అభిమానం, ఆప్యాయత, ఆశీర్వాదాలు ఎల్లప్పుడు తనపై



ఇలాగే ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.

# ప్రధాని మోదీకి రాహుల్, ఖర్గే శుభాకాంక్షలు

ఎక్స్'లో శుభాకాంక్షలు తెలియజేసిన రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే
మధ్యప్రదేశ్‌లో పర్యటించి కీలక పథకాలకు శ్రీకారం చుట్టనున్న ప్రధాని
దేశంలోనే తొలి పీఎం మిత్ర టెక్స్‌టైల్ పార్కుకు శంకుస్థాపన
మహిళలు, చిన్నారుల ఆరోగ్యం కోసం జాతీయ స్థాయిలో రెండు పథకాల ప్రారంభం
దేశవ్యాప్తంగా లక్షకు పైగా భారీ వైద్య శిబిరాల నిర్వహణ

**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 17**

ప్రధాని నరేంద్ర మోదీ ఈ రోజు తన 75వ పుట్టినరోజు జరుపుకుంటున్నారు. ఈ సందర్భంగా ఆయనకు పలువురు రాజకీయ ప్రముఖుల నుంచి శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సోషల్ మీడియా వేదికగా ప్రధానికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. "ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారికి పుట్టినరోజు శుభాకాంక్షలు. ఆయన మంచి ఆరోగ్యంతో ఉండాలని కోరుకుంటున్నాను" అని రాహుల్ గాంధీ 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. అటు మల్లికార్జున ఖర్గే కూడా, "ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి పుట్టినరోజు శుభాకాంక్షలు. ఆయనకు మంచి ఆరోగ్యం, దీర్ఘాయుష్షు లభించాలని ఆకాంక్షిస్తున్నాను" అని పేర్కొన్నారు. కాగా, ప్రధాని పుట్టినరోజును పురస్కరించుకుని దేశవ్యాప్తంగా పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ప్రధాని మోదీ మధ్యప్రదేశ్‌లోని ధార్ జిల్లా, భైంసోలా గ్రామంలో పర్యటించనున్నారు. అక్కడ దేశంలోనే మొట్టమొదటి పీఎం మిత్ర (మెగా ఇంటిగ్రేటెడ్ టెక్స్‌టైల్ రీజియన్ అండ్ అపెరల్) పార్కుకు ఆయన శంకుస్థాపన చేయనున్నారు. ఈ పార్కు ఏర్పాటుతో రాష్ట్రంలో టెక్స్‌టైల్ పరిశ్రమ అభివృద్ధికి పెద్దపీట వేసినట్లు అవుతుంది. ఇదే పర్యటనలో ప్రధాని మరో రెండు



కీలకమైన జాతీయ పథకాలను ప్రారంభించనున్నారు. మహిళలు, చిన్నారులు, కౌమార బాలికల ఆరోగ్యం, పోషకాహార సేవలను బలోపేతం చేసే లక్ష్యంతో 'స్వస్థ నారి, సశక్త్ పరివార్', ఎనిమిదవ 'రాష్ట్రీయ పోషణ్ మాహ్' కార్యక్రమాలకు శ్రీకారం చుట్టనున్నారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా ఈ రోజు నుంచి అక్టోబర్ 2 వరకు దేశవ్యాప్తంగా లక్షకు పైగా ప్రత్యేక ఆరోగ్య శిబిరాలను నిర్వహించనున్నారు. ఇది దేశ చరిత్రలోనే అతిపెద్ద ఆరోగ్య కార్యక్రమంగా నిలవనుంది. ఈ శిబిరాల్లో మహిళల కోసం ప్రత్యేకంగా వ్యాధి నిర్ధారణ పరీక్షలు, రక్తహీనత, టీబీ, సికిల్ సెల్ వ్యాధి పరీక్షలతో పాటు గర్భిణులు, బాలింతలకు వైద్య సేవలు అందిస్తారు. గైనకాలజీ, పీడియాట్రిక్స్, డెర్మటాలజీ వంటి ప్రత్యేక వైద్య సేవలను కూడా అందుబాటులో ఉంచనున్నారు. దీంతోపాటు దేశవ్యాప్తంగా రక్తదాన శిబిరాలను కూడా ఏర్పాటు చేస్తున్నారు.

# ఈపూరులో కోల్డ్ స్టోరేజీకి మంత్రి శంకుస్థాపన

ఈపూరు : పొగాకును కొనుగోలుకు ప్రభుత్వం సిద్ధంగా ఉన్నా వాటిని నిల్వ చేసేందుకు గోదాములు లేక ఇబ్బందులు ఎదుర్కొన్నామని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. మండల కేంద్రమైన ఈపూరులో సొసైటీ ఆధ్వర్యంలో కోల్డ్ స్టోరేజ్ నిర్మాణానికి ప్రభుత్వ చీఫ్‌విప్ జివి ఆంజనేయులు, జిడిసిసి బ్యాంక్ చైర్మన్ మక్కెన మల్లికార్జునరావుతో కలిసి మంత్రి బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో మంత్రి రవికుమార్ మాట్లాడుతూ ఈపూరు పరిసర ప్రాంత రైతులకు అందుబాటులో ఉండేలా 10 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల కోల్డ్ స్టోరేజ్‌ను రూ.11.88 కోట్లతో నిర్మించడం మంచి విషయమని, పంట చేతికందేలోగా నిర్మాణం పూర్తి చేయాలని అన్నారు.

# దసరా పండుగ కు ఊరు వెళ్తున్నారా..?

-జర భద్రం
-అమీన్పూర్ పోలీస్




**అమీన్పూర్: సెప్టెంబర్ 17 (నివాస్ న్యూస్ ప్రతినిధి)**

1) ఊరికి వెళ్లేవారు తమ అడ్రస్ ఫోన్ నెంబర్ స్థానిక పోలీస్ స్టేషన్లో ఇవ్వండి.
2) ఇంటి తాళాలు పూల కుండీలు, షూ రాక్స్, డోర్ మాట్స్ కింద పెట్టకండి.
3) ఇంటి తాళాలు విలువైన వస్తువులు మీ వెంట తీసుకెళ్లండి.
4) వాహనాలను రోడ్డు బయట కాకుండా ఇంటి ఆవరణలో పార్క్ చేయండి.
5) పని మనిషి ఉంటే రోజు వాకిలివుడ్చి ముగ్గు పెట్టమని చెప్పండి.
6) ఇంటి డోర్ కు సెంట్రల్ లాకింగ్ సిస్టంను ఏర్పాటు చేసుకోండి.
7) సీసీ కెమెరాలను ఎప్పటికప్పుడు ఆన్ లైన్ చూసుకుంటూ ఉండాలి.
8) మీరు ఊరు వెళ్తున్న విషయాన్ని మీకు నమ్మేకమైన వ్యక్తులకు చెప్పి వెళ్ళండి.
9) కొత్త వ్యక్తుల కదలికలపై ఏదైనా సమస్య వస్తే 100 డయల్ చేసే సమాచారం ఇవ్వండి.

# క్యాంప్ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరించిన మంత్రి వాకిటి శ్రీహరి



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం.ప్రజా పాలన దినోత్సవం పురస్కరించుకొని మక్తల్ పట్టణంలోని క్యాంప్ కార్యాలయంలో రాష్ట్ర పాడి పశుసంవర్ధక, డెయిరీ, క్రీడా యువజన ,మత్స శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ... దేశవ్యాప్తంగా అందరికీ 1947 ఆగస్టు 15వ తేదీనే స్వాతంత్రం వచ్చిందని, ఆ రోజునే జాతీయ జెండా ఎగిరిందని... అయితే హైదరాబాద్ స్టేట్ లో మాత్రం 1948 సెప్టెంబర్ 17వ తేదీన స్వాతంత్రం వచ్చి అదే రోజు జాతీయ జెండా ఎగిరిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రానికి సెప్టెంబర్ 17వ తేదీ అత్యంత ప్రాముఖ్యత ఉందని గుర్తు చేశారు. గత రెండేళ్ల కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్టు తెలిపారు. ఏకకాలంలో రైతులకు రుణమాఫీ చేయడంతో పాటు, పంటకు మద్దతు ధరతో పాటు సబ్సిడీ ఇచ్చామని తెలిపారు. గత దశాబ్ద కాలంగా పెండింగ్ లో ఉన్న రేషన్ కార్డులను మంజూరు చేశామని అన్నారు. మక్తల్ ప్రాంతంలో గత ప్రభుత్వ హయాంలో ఒక్క డబుల్ బెడ్ రూమ్ కూడా ఇవ్వలేదని, తమ హయాంలో 3500 ఇందిరమ్మ ఇండ్లను నియోజకవర్గానికి కేటాయించుకున్నామని తెలిపారు. దీంతోపాటు మక్తల్ లో 150 పడకల ఆసుపత్రి, అత్యధిక సదుపాయాలతో మినీ స్టేడియం, కోర్టు సముదాయం త్వరలో ప్రారంభం కానున్నాయని.. డయాలసిస్ సెంటర్, డిగ్రీ కాలేజీలను సైతం ప్రారంభించుకున్నామని తెలిపారు. ఎన్నో ఏళ్లుగా పెండింగ్లో ఉన్న మక్తల్ -నారాయణ పేట%ఒ% కొడంగల్ ఎత్తిపోతల పథకానికి శ్రీకారం చుట్టి ఉట్కూరు, నారాయణపేట, కొడంగల్ ప్రాంతాలకు సాగునీరు అందించేందుకు చర్యలు చేపట్టామని అన్నారు. పెండింగ్ లో ఉన్న అనుగొండ ఆర్ఆర్ సెంటర్ కు నిధులు మంజూరు చేసుకున్నామని, భూత్పూర్, నేరేడ్ గమ్ లకు సైతం త్వరలోనే ఆర్ఆర్ సెంటర్ మంజూరు చేయిస్తామని భరోసా ఇచ్చారు. నియోజకవర్గం లో ప్రతి గ్రామానికి రహదారి ఏర్పాటు చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం 100 శాతం కృషి చేస్తుందని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, రాజకీయ ప్రముఖులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ ఎడ్యుకేషన్ పాలసీపై సీఎం రేవంత్ సమీక్ష




**హైదరాబాద్ న్యూస్ సెప్టెంబర్ 17**

విద్యావిధానం ప్రక్షాళనకు ప్రభుత్వం నిర్ణయించింది కొత్త పాలసీతో విద్యావిధానంలో సమూల మార్పులు జరగాలి ప్రతిసంవత్సరం 1.10 లక్షల మంది.. ఇంజినీరింగ్ విద్యార్థులు ఉత్తీర్ణత సాధిస్తున్నారు వారిలో 15శాతం మంది మాత్రమే ఉద్యోగాలు పొందుతున్నారు విద్యలో ప్రభుత్వ పాత్ర తగ్గిపోతోంది పేదరిక నిర్మూలనకు విద్య ఒక్కటే మార్గం-సీఎం రేవంత్ విద్యావిధానంలో సమూల మార్పులకు సలహాలు ఇవ్వాలిదేశ విద్యావిధానాన్ని మార్చేలా.. తెలంగాణ కొత్త విద్యావిధానం ఉండాలి-సీఎం రేవంత్ స్కూల్ ఎడ్యుకేషన్లో లోపాలు ఉన్నాయి 1 నుంచి 12 తరగతుల వరకు సమూల మార్పులు రావాలి సమాజానికి మేలు జరుగుతుందంటే.. రాజకీయంగా ఎలాంటి ఇబ్బందులైనా ఎదుర్కొంటా-రేవంత్

# తాసిల్దార్ కార్యాలయంలో ఘనంగా ప్రజా పాలన దినోత్సవం.




మహబూబాబాద్ జిల్లా సెప్టెంబర్ 17 (నివాస్ న్యూస్) కురవి మండలం తాసిల్దార్ కార్యాలయలో బుధవారం ప్రజా పాలన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.మండల ఎమ్మార్వో విజయ జాతీయ జెండాను ఆవిష్కరించిన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ...ప్రజా పాలనలో పారదర్శకతను పెంచి, ప్రజలకు మరింత సమర్థవంతమైన సేవలు అందించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఇలాంటి కార్యక్రమాలు ప్రజల్లో అవగాహన పెంపొందించి,స్ఫూర్తిని నింపుతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డి.టీ గణేష్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ నెల్లూరి రవికుమార్,ఆర్.ఐ లక్ష్మి రెడ్డి,సీనియర్ అసిస్టెంట్,దుర్గ ప్రసాద్,జూనియర్ అసిస్టెంట్ లు ప్రతాప్,సృజన,రికార్డ్ అసిస్టెంట్.అంకయ్య,మల్లారెడ్డి, డానియల్,భూభారతి ఆపరేటర్ మురళి, జిపిఓ విజయ సోమిరెడ్డి, ధరావత్ జుంకీలాల్,రమాదేవి,అనిల్ కుమార్,రవి, ప్రభాకర్, కర్ణాకర్, నిర్మల,ప్రియాంక, చైతన్య,జంగం రవి తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛతా హీ సేవా తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం పురస్కరించుకొని నాగారం పురపాలక సంఘంలో ప్రత్యేక కార్యక్రమాలు




**నివాస్ న్యూస్ / మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర మండల్ నాగారం**

దేశవ్యాప్తంగా జరుపుకుంటున్న స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం, అలాగే తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం ను పురస్కరించుకొని, నాగారం పురపాలక సంఘంలో శుభ్రత, ప్రజాపాలనపై వివిధ ప్రత్యేక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమాలు పురపాలక సంఘం కమిషనర్ శ్రీ ఎస్. భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. కమిషనర్ జెండా ఆవిష్కరణ చేసి, స్వచ్ఛత ప్రతిజ్ఞను పురపాలక సిబ్బంది, గ్రామ పెద్దలు, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు యువతతో కలిసి పఠించారు. తదనంతరం పట్టణంలోని ప్రధాన వీధులలో స్వచ్ఛత ర్యాలీ నిర్వహించి ప్రజలకు పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. పట్టణంలోని రోడ్లు, పార్కులు, ప్రభుత్వ భవనాల పరిసరాల్లో పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టి చెత్త తొలగింపు, శుభ్రత చర్యలు తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఇంజనీర్ సంతోష్ కుమార్, మేనేజర్ సురేష్ రెడ్డి, రెవెన్యూ ఆఫీసర్ నాగేశ్వరరావు, టౌన్ ప్లానింగ్ ఇంచార్జ్ తిరుపతి రెడ్డి, ఎన్విరాన్మెంటల్ ఇంజినీర్ బి. శ్రవణ్ కుమార్ సహ మున్సిపాలిటీ సిబ్బంది, గ్రామస్తులు, యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కమిషనర్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ "పరిశుభ్రత మన బాధ్యత మాత్రమే కాదు, మన సంస్కృతిలో కూడా ఒక ముఖ్య భాగం. ప్రతి పౌరుడు పరిశుభ్రతకు కట్టుబడి ఉంటేనే ఆరోగ్యం, అభివృద్ధి సాధ్యమవుతుంది" అని అభిప్రాయపడ్డారు....

# పంటల నమోదు వేగవంతం చెయ్యాలి

నెల దాటిన పంటలపై నానో యూరియా స్ప్రే చెయ్యాలి
-జిల్లా వ్యవసాయ అధికారి శ్రీమతి అనురాధ



**నివాస్ న్యూస్ ప్రతినిధి**

ఈరోజు గీసుగొండ మండలంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీమతి అనురాధ పర్యటించి PACS, ఏలుకుర్తి వద్ద ఎరువుల అమ్మకపు రికార్డ్స్ తనిఖీ చేసి గోదామును పరిశీలించడం జరిగింది. డీలర్స్, CEO లు ఇన్వాయిస్ ఫైల్, స్టాక్ రిజిస్టర్, బిల్లు బుక్స్ ఎప్పటికప్పుడు సరి చూసుకోవాలని, ప్రతీ సేల్స్ ఆరోగ్య దీపిక కార్డ్స్ పై రాసి ఈపాస్ తోనే చెయ్యాలన్నారు.అనంతరం ఏలుకుర్తి కి చెందిన రైతు దుమాల రాజుకు చెందిన పూత దశలోఉన్న పత్తి పంటపై నానో యూరియా మరియు సాగరిక గోల్డ్ ( పొటాష్ -14%) కలిపి స్ప్రే చేపించడం జరిగింది. పూత, కాత దశలో వున్న పత్తి పంటకు గుళికల రూపంలోఉన్న యూరియా బదులుగా ద్రవరూప నానో యూరియా స్ప్రే చెయ్యాలన్నారు. దీనితో పాటు నానో పొటాష్ /సాగరిక గోల్డ్ కలిపి స్ప్రే చేస్తే మంచి ఫలితం ఉంటుందన్నారు. వరి పొలాలువున్న రైతులు మాత్రమే ఈ సమయంలో గుళికల యూరియా వాడుకోవాలన్నారు. నీళ్లు తీసి బురద పొలంలో యూరియా గుళికలు చల్లితే వరి పంటకు నత్రజని సరిగ్గా అందుతుందన్నారు.

తర్వాత ఏలుకుర్తి, మచ్చాపూర్, హార్జ్యతండా గ్రామాల్లో AEO లు చేస్తున్న డిజిటల్ క్రాప్ సర్వే (DCS) ను పర్యవేక్షించారు. ఆమె మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఈ పంటల నమోదు కార్యక్రమం (DCS) వల్ల రైతులకు బహుళ ప్రయోజనాలు ఉన్నాయన్నారు. ఖచ్చితమైన పంటల నమోదు జరిగితే వివిధ పంటల కోత సమయం, దిగుబడి స్థాయి, మార్కెటింగ్ సన్నాహ సమయం సరిగ్గా అంచనా వేయబడుతుంది మరియు అనుకోని పరిస్థితుల్లో పంట నష్టం జరిగితే వెనువెంటనే అంచనాలు సిద్ధంగా చెయ్యడానికి ఈ డేటా ఉపయోగపడుతుంది అని అన్నారు. ఈ క్షేత్ర పర్యటనలో ఆమె వెంట మండల వ్యవసాయ అధికారి పి. హరి ప్రసాద్ బాబు, AEO లు పి. స్మిత(ఎలుకుర్తి క్లస్టర్), కె. రజిని(గీసుగొండ క్లస్టర్) వున్నారు. కార్యక్రమంలో PACS, ఎలుకుర్తి చైర్మన్ R. మోహన్ రెడ్డి, CEO సాంబశివుడు, ఫర్టిలైజర్ డీలర్స్, రైతులు పాల్గొన్నారు. పి. హరి ప్రసాద్ బాబు, మండల వ్యవసాయ అధికారి, గీసుగొండ.

# మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కలెక్టరేట్ లో తెలంగాణ రాష్ట్ర ప్రజా పాలన దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి





నివాస్ న్యూస్ / మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా. ప్రభుత్వ ఉద్యోగులు తమ విధి నిర్వహణలో ప్రజలకు తమ వంతు సేవ అందిస్తూనే, తమ గౌరవాన్ని కాపాడుకోవాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి అన్నారు. మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కలెక్టరేట్ లో తెలంగాణ రాష్ట్ర ప్రజా పాలన దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలలో మేడ్చల్ డిసిపి కోటిరెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్లు రాధికగుప్తా, విజయేందర్ రెడ్డి లు పాల్గొన్నారు. బుధవారం కలెక్టరేట్ ప్రాంగణంలో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర ప్రజా పాలన దినోత్సవ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ మను చౌదరి ముఖ్య అతిథిగా విచ్చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అందరికి తెలంగాణ రాష్ట్ర ప్రజా పాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులు తమ విధి నిర్వహణలో భాగంగా ప్రజలకు తాము చేయగలిగినంత సేవలు అందించాలని కలెక్టరు సూచించారు. నీతి నిజాయితీగా తమ విధులు నిర్వహిస్తూ తమ గౌరవాన్ని కాపాడుకోవాలని తెలిపారు. అనంతరం తెలంగాణ గీతానికి వందనం చేసారు. ముందుగా జిల్లా కలెక్టరు, డిసిపి లు పోలీసు వందనాన్ని స్వీకరించారు ఈ కార్యక్రమంలో జిల్లా అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింహాలు, జిల్లా గ్రంధాలయ సంస్థ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియ, డిఆర్డిఓ సాంబశివరావు, జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి వినోద్ కుమార్, డిఇఓ విజయకుమారి, కలెక్టరేట్ పరిపాలన అధికారి రాంమోహన్, ఇంచార్జ్ డిఆర్డిఓ పిడి కాంతమ్మ, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కారణజన్ముడు శ్రీ నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా సేవా పక్షంలో భాగంగా అపోలో హాస్పిటల్ సౌజన్యంతో ఫ్రీ హెల్త్ క్యాంపు ను నాగారం మాజీ మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్ర రెడ్డి ప్రారంభించారు...






నివాస్ న్యూస్ / మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర మండల్ నాగారం కారణజన్ముడుశ్రీనరేంద్రమోడీ జన్మదిన సందర్భంగాసేవా పక్షంలోభాగంగా అపోలో హాస్పిటల్ సౌజన్యంతో ఫ్రీ హెల్త్ క్యాంపు ను నాగారం మాజీ మున్సిపల్ చైర్మన్ కౌకుంట్లచంద్రరెడ్డిముఖ్య అతిథిగావిచ్చేసి ప్రారంభించడం జరిగింది రామకృష్ణ నగర్ కమ్యూనిటీ హాల్ 14వ వార్డులో ఏర్పాటు చేసిన ఇలాంటి కార్యక్రమాల ద్వారా ప్రజలకు ఉచితంగా సేవలు అందించడానికి ముందుకొచ్చిన డాక్టర్ల బృందాన్ని అభినందించారు జనరల్ ఫిజీషియన్, కంటి, దంత , క్యాన్సర్, ఇతర పరీక్షలు వాటిపై ఉచితంగా అందిస్తున్నారని ప్రజలుఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలనినాగారం మున్సిపల్ పరిధిలో మరికొన్ని ప్రాంతాలలో కూడా ఇలాంటి హెల్త్ క్యాంపు లు పెట్టిస్తాను అని చెప్పారు ఈ కార్యక్రమంలో 14వ వార్డు మాజీ మున్సిపల్ కౌన్సిలర్ బిజ్జ శ్రీనివాస్ గౌడ్ , రామక్కపేట రవీందర్ రెడ్డి, మరియు 14వ వార్డులోని కాలనీ వాసులు పాల్గొనడం జరిగింది....


# విశాఖలో సీఎం చంద్రబాబు పర్యటన.



**విశాఖ జిల్లా నివాస్ న్యూస్ సెప్టెంబర్ 17**

ఉమెన్ అండ్ చైల్డ్ హెల్త్ స్క్రీనింగ్ క్యాంప్‌లో పాల్గొన్న సీఎం చంద్రబాబు. ఆర్కే బీచ్‌లో రోడ్‌లో స్టాల్స్ సందర్శించిన సీఎం చంద్రబాబు. క్యాన్సర్ పరీక్షలు, స్క్రీనింగ్‌ను ప్రారంభించిన సీఎం చంద్రబాబు. చిన్నారులకు టీకాలు వేసిన సీఎం చంద్రబాబు.


# రాజధాని కోసం అసైన్డ్ భూములిచ్చిన రైతులకు ఊరట



**అమరావతి నివాస్ న్యూస్ సెప్టెంబర్ 17**

గతంలో అసైన్డ్ భూములను ల్యాండ్ పూలింగ్ ద్వారా సీఆర్డీయే కు ఇచ్చిన వారికి రిటర్నబుల్ ప్లాట్ లలో అసైన్డ్ అని పేర్కొన్న ప్రభుత్వం అసైన్డ్ అని ఉండటంతో తమ ప్లాట్ లు అమ్ముడు పోవడం లేదని ప్రభుత్వానికి తెలిపిన రైతులులి అసైన్డ్ రైతులు ఇచ్చిన భూములకు కూడా రిటర్నబుల్ ప్లాట్ల లో అసైన్డ్ అనే పదం తీసివేసి పట్టా భూమి అని పేర్కొనాలని సూచించిన సీఎం ఈ మేరకు ఈ రోజు ల్యాండ్ పూలింగ్ చట్టంలో 9.24 లోని కాలం నంబర్ 7, రూల్ నంబర్ 11 (4) క్లాజ్ ను మారుస్తూ జీవో జారీ చేసిన ప్రభుత్వంలి జీవో నంబర్ 187 ను విడుదల చేసిన పురపాలక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సురేష్ కుమార్

# జీఎస్టీ ద్వారా రూ.22 లక్షల కోట్ల ఆదాయంనిర్మలా సీతారామన్



**ఢిల్లీ హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 17**

2017కు ముందు 17 రకాల పన్నులు ఉండేవని.. వాటిపై 8 సెస్సులు కూడా ఉండేవని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. జీఎస్టీ సంస్కరణలపై విశాఖలోని మధురవాడలో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. “2017కు ముందు 65 లక్షల మంది పన్ను చెల్లింపుదారులు ఉండేవాళ్లు. ఈ 8 ఏళ్లలో రాష్ట్రాల సహకారంతో చెల్లింపుదారులు 1.51 కోట్లకు పెరిగారు. 2018 సంవత్సరంలో జీఎస్టీ ద్వారా రూ.7.19లక్షల కోట్ల ఆదాయం రాగా.. 2025లో రూ.22.08 లక్షల కోట్లు వచ్చింది. 140 కోట్ల మందికి వర్తించే జీఎస్టీపై పెద్ద నిర్ణయం తీసుకున్నాం” అని తెలిపారు.

## సుప్రీం కోర్టు తీర్పుపై రివ్యూ పిటిషన్ దాఖలు చేయాలి

న్యూఢిల్లీ బ్యూరో : సుప్రీంకోర్టు టెట్ తీర్పు, ఆర్‌టిఈ చట్టంలోని సెక్షన్ 23 సవరణపై రివ్యూ పిటిషన్ దాఖలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్‌టిఎఫ్‌ఐ) కోరింది. ఈ మేరకు బుధవారం నాడిక్కడ ప్రధానమంత్రికి, కేంద్ర విద్యా మంత్రికి ఎస్‌టిఎఫ్‌ఐ అధ్యక్షుడు సిఎన్ భారతి, ప్రధాన కార్యదర్శి చావా రవి, కోశాధికారి టిఎకె షఫీ వినతి పత్రం అందజేశారు. టెట్ సిలబస్, అర్హత మార్కుల సవరణ కోసం ఎన్‌సిటిఈకి ప్రాతినిధ్యానికి ఆర్‌టిఈ చట్టంలోని సెక్షన్ 23 సవరణపై రివ్యూ పిటిషన్ దాఖలు చేయాలని కోరారు.

# అమరవీరులకు నివాళులర్పించిన సీఎం



**హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 17**

రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఇవాళ నిర్వహిస్తున్న ‘తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం’ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి అమరవీరులకు నివాళులర్పించారు. పలువురు ప్రజాప్రతినిధులతో కలిసి గన్పార్క్ ని అమరవీరుల స్మారక స్తూపం వద్ద పుష్పాంజలి ఘటించారు. వారి త్యాగాలను ఆయన స్మరించుకున్నారు. మరోవైపు ఖమ్మంలో జరిగిన వేడుకల్లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పాల్గొన్నారు.

# అమరావతి సీఎస్, డీజీపీ, ఉన్నతాధికారులతో స్పీకర్ అయ్యన్నపాత్రుడు సమీక్ష.



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 17**

అసెంబ్లీ సమావేశాల్లో సభ్యులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేయాలని ఆదేశం ప్రశ్నోత్తరాల్లో సభ్యులకు సమాధానాలు సకాలంలో చేరాలని స్పీకర్ ఆదేశం.. ఎమ్మెల్యేలంతా అసెంబ్లీకి రావాలని కోరుతున్నా. తమ ప్రాంత సమస్యల పరిష్కారానికి ఇదో సదావకాశం.. అయ్యన్నపాత్రుడుగా నాకు గౌరవం ఇవ్వాలని అడగట్లేదు. సభాపతి స్థానానికి గౌరవం ఇవ్వాల్సిన బాధ్యత వైసీపీ ఎమ్మెల్యేలకు ఉంది.. ప్రజా సమస్యలు చర్చించేందుకు అందరికీ అవకాశం కల్పిస్తా. వైసీపీ ఎమ్మెల్యేలు అసెంబ్లీకి రాకుండా తిరగటం మంచిది కాదు స్పీకర్ అయ్యన్నపాత్రుడు

# ప్రధాని మోడీ పుట్టినరోజు సందర్భంగా మొక్కలు నాటిన కె.ఎన్. రాజశేఖర్

## వివిధ రకాల 30 మొక్కలు నాటిన



**నివాస్ న్యూస్ కొత్తగూడెం**

భారత ప్రధాని నరేంద్ర మోడీ 75వ జన్మదినం సందర్భంగా ప్రకృతి ప్రేమికుడు కె.ఎన్. రాజశేఖర్ కనకదుర్గ గుడి,వెంకటగిరి గుట్ట,బోడగుట్ట ప్రాంతాలలో 30 మొక్కలు నాటారు.అదేవిధంగా వివిధ రకాల విత్తనాలను కూడా నాటి శుభాకాంక్షలు తెలిపారు. పచ్చని పర్యావరణం కోసం తాను చేపట్టిన “ప్లాస్టిక్ బొకేలు వద్దు - పచ్చని మొక్కలే ముద్దు” నినాదాన్ని కొనసాగిస్తూ, పెద్దలు- పిల్లలందరినీ ప్రకృతి హరిత దీక్షలో భాగస్వాములను చేస్తున్నారు. విత్తన మొక్కలతో మట్టి గణపతులు తయారు చేయడం, “మీ గూడుతో పాటు పిచ్చుక గూడుని నిర్మించండి” అనే కార్యక్రమం ద్వారా పిచ్చుకల సంరక్షణకు కృషి చేస్తున్నారు. నిరంతరం మొక్కలు నాటే తన సేవను గుర్తించి, భారత ప్రధాని నరేంద్ర మోడీ 114వ మన్ కి బాత్ లో ప్రశంసించారు. మొక్కలు నాటడం ద్వారా వన్యప్రాణులకు ఆహారం, నివాసం లభిస్తుందని, పర్యావరణానికి మేలుచేస్తుందని చెప్పిన రాజశేఖర్, మోడీ పుట్టినరోజు సందర్భంగా ఈ కార్యక్రమంలో పాల్గొనడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.

# విశ్వకర్మ భగవాన్ జయంతి సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన మంత్రి సీతక్క



**ములుగు నివాస్ న్యూస్ సెప్టెంబర్ 17**

శ్రీ శ్రీ విశ్వకర్మ భగవాన్ జయంతిని పురస్కరించుకుని ములుగు జిల్లా విశ్వకర్మ సంఘం వారి ఆధ్వర్యంలో ములుగు ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో మహా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయగా రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి విశ్వకర్మ జయంతి వేడుకల్లో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్ ,మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి విశ్వకర్మ సంఘం నాయకులు సభ్యులు మహిళలు తదితరులు పాల్గొన్నారు

# కేంద్ర మంత్రి గౌరవనీయులైన జి. కిషన్ రెడ్డి గారిచే “బెస్ట్ ఎడ్యుకేషన్ ఎక్సెలెన్స్ అవార్డు” అందుకున్న వైబ్రెంట్ అకాడమీ డైరెక్టర్ రాజేందర్ రెడ్డిని సన్మానించిన టెన్త్ క్లాస్ మిత్ర బృందం.



**హనుమకొండ జిల్లా సెప్టెంబర్ 17 న్యూస్**

హనుమకొండ పట్టణంలో లెక్చరర్ గా రెండు దశాబ్దాల పాటు విద్యా బోధన చేసి అనేకమంది విద్యార్థులకు బంగారు భవిష్యత్తును అందించి విద్యారంగంలో సుదీర్ఘ అనుభవం గల చిట్టేటి రాజేందర్ రెడ్డి కార్పొరేట్ కాలేజీలకు దీటుగా హనుమకొండ పట్టణంలో రాజస్థాన్-కోటా వారి వైబ్రేంట్ అకాడమీ సంస్థను స్థాపించడం జరిగింది. ఈ కాలేజీలోని విద్యార్థులకు నాణ్యమైన మంచి విద్యను అందించడంతోపాటు, రుచికరమైన, పౌష్టిక ఆహారాన్ని అందిస్తూ స్థాపించిన అనతి కాలంలోనే అనేక మంది విద్యార్థులతో ఉత్తర తెలంగాణలోనే ప్రముఖ విద్యా సంస్థగా పేరుగాంచింది. విద్యారంగంలో విశేష కృషి చేసినందుకుగాను రాజ్ న్యూస్ వారు రాజేందర్ రెడ్డిని గుర్తించి ఈ విద్యా సంవత్సరంలో” బెస్ట్ ఎడ్యుకేషన్ ఎక్సలెన్స్ అవార్డు” ప్రధానం చేయడం జరిగింది. రాజేందర్ రెడ్డి కి అవార్డు రావడం పట్ల తన చిన్ననాటి మిత్రులైన పదవ తరగతి 1994 -95 మిత్ర బృందం ఈ రోజున ఘనంగా సన్మానిస్తూ అభినందించడం జరిగింది. సన్మానించిన వారిలో లావుడియా రాజు నాయక్,రాజేశ్వరరావు, రాజయ్య, రఘుపతి, సత్యనారాయణ శ్రీనివాస్, రవీందర్ రెడ్డి, తిరుపతి సుధాకర్, సుల్తాన్, రమేష్, నాగరాజు , రవి , సునీత సౌందర్య, సునీత తదితరులు పాల్గొన్నారు.

# కర్ణాటకలో సినిమా తరహా దోపిడీ.. బ్యాంకు సిబ్బందిని కట్టేసి 50 కిలోల బంగారం లూటీ

**కర్ణాటక విజయపుర జిల్లాలో ఎస్‌బీఐ బ్యాంకులో భారీ దోపిడీ**

**సైనిక దుస్తుల్లో వచ్చి సిబ్బందిని కట్టేసి లూటీకి పాల్పడ్డ దుండగులు**

**సుమారు 50 కిలోల బంగారం, రూ.8 కోట్ల నగదు అపహరణ**

**దొంగలు మహారాష్ట్రకు పారిపోయి ఉంటారని పోలీసుల అనుమానం**

**నాలుగు నెలల క్రితం ఇదే జిల్లాలో మరో బ్యాంకులోనూ ఇదే తరహా ఘటన**




హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 17కర్ణాటకలో మరోసారి భారీ బ్యాంకు దోపిడీ కలకలం సృష్టించింది. విజయపుర జిల్లా చడ్చనా పట్టణంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) శాఖను లక్ష్యంగా చేసుకున్న దుండగులు, ఏకంగా 50 కిలోల బంగారం, రూ.8 కోట్ల నగదును దోచుకెళ్లారు. మంగళవారం సాయంత్రం సైనిక దుస్తులను పోలిన దుస్తులతో బ్యాంకులోకి ప్రవేశించిన దొంగలు, తుపాకులతో సిబ్బందిని బెదిరించి ఈ లూటీకి పాల్పడ్డారు. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం, మంగళవారం సాయంత్రం 6:30 గంటల సమయంలో బ్యాంకు మూసివేసే వేళ, ముసుగులు ధరించిన దుండగులు బ్యాంకులోకి చొరబడ్డారు. లోపలికి రాగానే నాటు తుపాకులు, ఇతర ఆయుధాలతో మేనేజర్, క్యాషియర్ సహా మిగతా సిబ్బందిని బెదిరించారు. అలారం బటన్ నొక్కకుండా వారిని కట్టడి చేసి, అందరినీ తాళ్లతో కట్టేశారు. అనంతరం స్ట్రాంగ్ రూమ్ వివరాలు తెలుసుకొని అందులోని బంగారం, నగదును దోచుకొని పరారయ్యారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. విజయపుర ఎస్పీ లక్ష్మణ్ నింబార్గి స్వయంగా దర్యాప్తును పర్యవేక్షిస్తున్నారు. బ్యాంకులోని సీసీటీవీ ఫుటేజీని స్వాధీనం చేసుకుని, క్లూస్ టీమ్, డాగ్ స్క్వాడ్ సాయంతో ఆధారాలు సేకరిస్తున్నారు. ముగ్గురి కంటే ఎక్కువ మంది ఈ దోపిడీలో పాల్గొని ఉంటారని, పక్కా ప్రణాళికతోనే దీనిని అమలు చేశారని పోలీసులు భావిస్తున్నారు. దోపిడీ అనంతరం దుండగులు మహారాష్ట్ర వైపు పారిపోయి ఉంటారని ఎస్పీ అనుమానం వ్యక్తం చేశారు. నిందితులను పట్టుకోవడానికి కర్ణాటక, మహారాష్ట్ర పోలీసులతో కలిసి ప్రత్యేక బృందాలు గాలింపు చర్యలు ముమ్మరం చేశాయి. కాగా, ఇదే విజయపుర జిల్లాలో నాలుగు నెలల క్రితం మే నెలలో కూడా కెనరా బ్యాంకులో ఇలాంటి భారీ దోపిడీ జరిగింది. అప్పుడు దుండగులు 58 కిలోల బంగారం, రూ.5.2 లక్షల నగదును ఎత్తుకెళ్లారు. స్వల్ప వ్యవధిలోనే మరో బ్యాంకులో ఇంత పెద్ద దోపిడీ జరగడంతో స్థానికంగా ఆందోళన వ్యక్తమవుతోంది.

# రేవంత్ రెడ్డి నియంత లెక్క వ్యవహారిస్తున్నాడు

హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 17రాష్ట్ర ముఖ్యమంత్రి ఒక్క రోజు కూడా సచివాలయానికి రావడం లేదు స్కూల్‌లు, కాలేజీలు బంద్.. ఆరోగ్యశ్రీ సేవల రద్దు, యూరియా కొరత, అంగన్వాడీ వర్కర్ల, రేషన్ డీలర్ల ఆందోళనలు ఇలా అన్ని వర్గాల పైన నియంతృత్వంతో రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్నాడు కంపెనీలతో ముడుపులు కలెక్ట్ చేయడం, దోచుకుని ఢిల్లీకి పంపించడమే రేవంత్ రెడ్డి ఏకైక పని రీజినల్ రింగ్ రోడ్ అలైన్మెంట్ మా ప్రభుత్వం ఉన్నప్పుడు రూపొందించడం జరిగింది... కానీ దాన్ని పూర్తిగా కాంగ్రెస్ ప్రభుత్వం తమ సొంత ప్రయోజనాల కోసం మార్చుతోంది ఫోర్త్ సిటీ దగ్గరలో ఉన్న తమ భూముల కోసం అలైన్మెంట్ మార్చడంతో రీజినల్ రింగ్ రోడ్ స్వరూపం మారిపోయింది. అనేక మంది రైతన్నలు తమ భూములు కోల్పోతున్నారు 12 వేల కోట్లు డ్రగ్స్ దొరికితే రాష్ట్ర



ముఖ్యమంత్రికి కనీసం సమాచారం లేదు దేశంలోనే రెండవ అతిపెద్ద డ్రగ్స్ రాష్ట్రంలో దొరకడం దారుణం ఇంత పెద్ద అరాచకం రాష్ట్రంలో నడుస్తుంటే ఈగల్ టీం, హైడ్రా అంటూ ఎందుకు తమాషాలు? అసలు ఇప్పటిదాకా హైడ్రా చేసిన పని ఏమిటి? - చిట్ చాట్‌లో కేటీఆర్

## యూకే బిజినెస్ ఫోరం నిర్వహించిన రోడ్ షోలో ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్




విశాఖ జిల్లా నివాస్ న్యూస్ సెప్టెంబర్ 17

నవంబర్ 14, 15తేదీల్లో విశాఖపట్నంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న పార్టనర్ షిప్ సమ్మిట్ –2025కు గ్లోబల్ పారిశ్రామికవేత్తలకు ఆహ్వానం పలికేందుకు లండన్ లోని ఇనిస్టిట్యూట్ ఆఫ్ డైరక్టర్స్, పాల్ మాల్ కన్వెన్షన్ వేదికగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం – యుకె బిజినెస్ ఫోరం నిర్వహించిన రోడ్ షోలో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... విజనరీ లీడర్ సీఎం చంద్రబాబు గారి నాయకత్వాన గత 15నెలల్లో రూ.10లక్షల కోట్ల పెట్టుబడులు ఆకర్షించగలిగామన్నారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానంలో దూసుకెళ్తున్నామని చెప్పారు.

## ప్రధాని నరేంద్రమోదీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సీఎం చంద్రబాబు



ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 17

సరైన సమయంలో సరైన నాయకుడు దొరకడం మన అదృష్టం. దృఢ సంకల్పంతో దేశాన్ని ముందుకు నడిపిస్తున్నారు. సబ్ కా సాథ్, సబ్ కా వికాస్ ఆయన చేపట్టిన సాహసోపేతమైన సంస్కరణ. ప్రజలు, దేశ శ్రేయస్సు పట్ల ఉన్న నిబద్ధత ఎందరో జీవితాలను ప్రభావితం చేసింది. అంకితభావంతో ఆయన మన ప్రపంచ స్థాయిని బలోపేతం చేశారు ఆరోగ్యం, అపరిమిత శక్తితో మాతృభూమికి మోదీ మరింత సేవ చేయాలని కోరుకుంటున్నా సీఎం చంద్రబాబు

## ప్రధాని మోదీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పవన్ కల్యాణ్.



ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 17

మీ క్రమశిక్షణ, నిబద్ధత దేశానికి గొప్ప మార్గదర్శకం. ఆత్మనిర్భర్ భారత్ కోసం మీరు అవిశ్రాంతంగా ప్రయత్నిస్తున్నారు. అణగారిన వర్గాల అభివృద్ధికి మీరు చేస్తున్న కృషి ప్రశంసనీయం. మీకు మంచి ఆరోగ్యం, దీర్ఘాయుష్షును ప్రసాదించాలి డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

## ప్రజలే రాసుకున్న పోరాట చరిత్ర మనది సీఎం రేవంత్



హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 17

ప్రజలే రాసుకున్న పోరాట చరిత్ర మనదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన తెలంగాణ ప్రజాపాలన దినోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. "ప్రపంచ ఉద్యమాల్లో సువర్ణాక్షరాలతో లిఖించదగిన పోరాటం మనది. సాయుధ పోరాట స్ఫూర్తితో నిన్నటి నియంత పాలనను పక్కనపెట్టాం. బంధుప్రీతి, ఆశ్రిత పక్షపాతానికి మా పాలనలో తావులేదు. ఉన్నత చదువుల ద్వారా మన యువత సత్తా చాటాలి. భవిష్యత్తులో పాఠశాలల రూపురేఖలు మారబోతున్నాయి. విద్యతో పాటు క్రీడలకు ప్రాధాన్యత ఇస్తున్నాం. త్వరలో రాష్ట్ర విద్యా విధానం తెస్తున్నాం" అని తెలిపారు.

## అమరావతి : రేపటి నుంచి అసెంబ్లీ వర్షాకాల సమావేశాలు.




ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 17

రేపు ఉదయం 9 గంటలకు శాసనసభ సమావేశాలు ప్రారంభం. రేపు ఉదయం 10 గంటలకు శాసనమండలి సమావేశాలు ప్రారంభం. అసెంబ్లీ సమావేశాల నిర్వహణపై స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఉన్నతస్థాయి సమీక్ష. సమీక్షకు హాజరైన సీఎస్, డీజీపీ, ఉన్నతాధికారులు.. అసెంబ్లీ సమావేశాలకు పటిష్ట భద్రతపై భేటీలో చర్చ. రేపు ప్రశ్నోత్తరాలతో ప్రారంభంకానున్న ఉభయసభలు.. ప్రశ్నోత్తరాల తర్వాత శాసనసభ వ్యవహారాల సలహా కమిటీ భేటీ. శాసనసభ సమావేశాల నిర్వహణపై బీఏసీలో నిర్ణయం.


## బీహార్ : పట్నా హైకోర్టు కీలక ఆదేశాలు.



ఢిల్లీ/హైదరాబాద్ నివాస్య సెప్టెంబర్ 17

ప్రధాని మోదీ మాతృమూర్తి ఏఐ వీడియో తొలగించాలంటూ కాంగ్రెస్‌కు ఆదేశం. మోదీ తల్లి హీరాబెన్‌పై కాంగ్రెస్ పార్టీ ఏఐ వీడియోపై తీవ్ర దుమారం. ఏఐ వీడియోను పోస్ట్ చేసిన బీహార్ కాంగ్రెస్ సోషల్ మీడియా. రెండు రోజులుగా దేశంలో వివిధ రాష్ట్రాలలో కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియాపై ఫిర్యాదులు. పాట్నా హైకోర్టులో దాఖల్కెన పిటిషన్‌ను విచారించిన కోర్టు. ఏఐ వీడియోను తొలగించాలంటూ కాంగ్రెస్ పార్టీకి పాట్నా హైకోర్టు ఆదేశం.


## విశాఖలో ఔట్‌రీచ్ ప్రోగ్రాం నెక్స్ జనరేషన్ జీఎస్టీ రిఫార్మ్స్ కార్యక్రమం.




విశాఖ జిల్లా నివాస్ న్యూస్ సెప్టెంబర్ 17

బుధవారం విశాఖలో జరిగే కార్యక్రమంలో పాల్గొననున్న నిర్మలా సీతారామన్. 'స్వస్త్ నారీ సశక్త పరివార్ అభియాన్' కార్యక్రమంలో పాల్గొననున్న నిర్మల. 'జీసీసీ బిజినెస్ సమ్మిట్'లో పాల్గొననున్న నిర్మలా సీతారామన్. ఇవాళ సాయంత్రం తిరిగి ఢిల్లీ వెళ్లనున్న నిర్మలా సీతారామన్.

## ప్రధాని మోదీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్.



ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 17

నా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన మిత్రుడు ట్రంప్ నకు ధన్యవాదాలు. 75వ పుట్టినరోజు సందర్భంగా మిత్రుడు ట్రంప్ ఫోన్ చేశారని ప్రధాని మోదీ ట్వీట్. మీలాగే, నేనూ భారత్–అమెరికా సమగ్ర భాగస్వామ్యానికి కట్టుబడి ఉన్నా. ప్రపంచ భాగస్వామ్యాన్ని కొత్త శిఖరాలకు తీసుకెళ్లడానికి కట్టుబడి ఉన్నా.లి ఉక్రెయిన్–రష్యా వివాద పరిష్కారం కోసం మీ చొరవకు మద్దతు ఇస్తున్నా : ప్రధాని మోదీ

## ఫుట్‌బాల్, సెపక్‌తక్రా జిల్లా జట్ల ఎంపిక

నివాస్ న్యూస్ ప్రతినిధి

సత్తెనపల్లి రూరల్ : స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి గుంటూరు జిల్లా అండర్–19 ఫుట్‌బాల్, సెపక్‌తక్రా బాలబాలికల జట్ల ఎంపికలు మండలంలోని నందిగామ జెడ్‌పి పాఠశాలలో బుధవారం జరిగాయి. ఫుట్‌బాల్‌కు ఎంపికైన క్రీడాకారులు కర్నూలు జిల్లా ఎమ్మిగనూరులో త్వరలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనాల్సి ఉంటుందని స్కూల్ గేమ్స్ కార్యదర్శి జి. నరసింహారావు తెలిపారు.

## ఆయుధాలు వీడనున్న మావోయిస్టులు?

హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 17 మావోయిస్టులు ఆయుధాలను విడిచిపెట్టాలని నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం ఈ మేరకు మావోయిస్టు పార్టీ అధికార ప్రతినిధి అభయ్ ఆగస్టు 15న రాసినట్లుగా ఉన్న లేఖ ఆలస్యంగా మంగళవారం సాయంత్రం వెలుగులోకి వచ్చింది. హిందీలో విడుదలైన ఈ లేఖలో.. తాత్కాలికంగా కాల్పులు విరమిస్తామని పేర్కొన్నారు.



2026 మార్చి 31 నాటికి మావోయిస్ట రహిత దేశంగా మారుస్తామని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా, అనేకమార్లు ప్రకటిం చిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా కేంద్రం చేపట్టిన ఆపరేషన్ కగార్ తో మావోయిస్టు పార్టీకి కోలుకోని దెబ్బ తగిలింది. వరుస ఎన్ కౌంటర్లలో మావోయిస్టు అగ్రనేతలు మరణించారు.

దీనికితోడు భారీ ఎత్తున మావోయిస్టులు ఇటీవలి కాలంలో పోలీసులకు లొంగిపోయారు. ఈ క్రమం లో కొంతకాలం ఆయుధా లను విడిచిపెట్టాలని మావో యిస్టు పార్టీ సంచలన నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

అభయ్ పేరిట విడుదలైన లేఖలో.. తాత్కాలికంగా కాల్పులు విరమిస్తామని పేర్కొన్నారు.అభయ్ పేరిట విడుదలైన లేఖలో.. ప్రపంచ వ్యాప్తంగా, దేశంలో మారుతున్న పరిస్థితులను పరిగణలోకి తీసుకుని ప్రధాని నరేంద్ర మోదీ, హోంమంత్రి అమిత్ షా వరకు అనేక మంది ఆయుధాలు వదిలిపెట్టి జనజీవన స్రవంతిలో కలవాలంటూ చేసిన విజ్ఞప్తులను దృష్టిలో ఉంచుకొని సాయుధ పోరాటం విరమించేందుకు సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించారు.

అయితే, ఈ అంశంపై దేశంలోని వేర్వేరు ప్రాంతా ల్లో ఉన్న ఇతర మావోయిస్టు నేతలతో చర్చించుకుని తుది నిర్ణయానికి వచ్చేందు కు కనీసం నెలపాటు ప్రభుత్వం తరపున కూడా కాల్పుల విరమణ కావాలని లేఖలో పేర్కొన్నట్లు తెలిసిం ది. తమ పార్టీ జనరల్ సెక్రటరీ నంబాల కేశవరావు ఎన్ కౌంటర్ లో అమరుడు కాకముందు నుంచే శాంతి చర్చల ప్రస్తావనను ప్రభు త్వం ముందుకు తెచ్చినట్లు అభయ్, వెల్లడించారు.

ఆయుధాలు వదులుకుంటా మని, ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు లేఖలో విజ్ఞప్తి చేశారు. తమకు ఒక నెల సమయం కావాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం పెద్దలతో వీడి యో కాల్ మాట్లాడేందుకు కూడా సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ప్రభుత్వం తన నిర్ణయాన్ని మీడియా లేదా ఇతర అవకాశాల ద్వారా తెలపాలని లేఖలో కోరిన మావోలు.. తమ ఈ–మెయిల్ ఐడీని విడుదల చేశారు.

మావోయిస్టు పార్టీ అధికార ప్రతినిధి అభయ్ పేరుతో విడుదలైన లేఖ ప్రస్తుతం మావోయిస్టు, పోలీసు వర్గాల్లో కలకలం రేపుతోంది. అయితే, మావోయిస్టుల లేఖను పోలీసు వర్గాలు ధ్రువీకరించడం లేదు. లేఖలోని వాస్తవికతను పరిశీలించాల్సి ఉందని ఛత్తీస్ గఢ్ డిప్యూటీ సీఎం, హోంమంత్రి విజయ్ శర్మ చెప్పారు. బస్తర్ రేంజ్ ఐజీ సుందర్ రాజ్ కూడా మావోయిస్టుల లేఖలోని వాస్తవికతను, అందులోని అంశాలను పరిశీలిస్తున్నా మని అన్నారు.

## జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజా పాలన దినోత్సవం వేడుకలు : జిల్లా ఎస్పీ రాంనాద్ కేకన్

మహబూబాబాద్ జిల్లా, సెప్టెంబర్ 17(నివాన్ న్యూస్) తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో ఉదయం 8:45 గంటలకు జిల్లా ఎస్.పి. సుధీర్ రాంనాథ్ కేకన్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు అధికారులకు, సిబ్బందికి, జిల్లా ప్రజలందరికి తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. 1947 ఆగస్టు 15న భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ, హైదరాబాద్ సంస్థానం నిజాం నిరంకుశ పాలనలో ఉండేది. ఆనాటి కేంద్ర హోమ్ మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ నేతృత్వంలో చేపట్టిన ఆపరేషన్ పోలో విజయవంతమై, అప్పటి నిజాంరాజు మీర్ ఉస్మాన్ అలీఖాన్ 1948 సెప్టెంబర్ 17 సాయంత్రం 5 గంటలకు రేడియోలో ఉపన్యాసిస్తూ హైదరాబాద్ సంస్థానం..! భారత యూనియన్ లో అంతర్భాగం అని ప్రకటించడం జరిగింది. కావున ఈ రోజును మనం "తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం" గా జరుపుకుంటున్నాం అన్నారు. ప్రజాపాలన ప్రభుత్వం అనగా ప్రజలచేత, ప్రజలకొరకు ఎన్నుకోబడిన ప్రభుత్వం అని, ప్రజల సంక్షేమం కొరకు అనేక పథకాలు అమలు చేస్తూ ప్రతి పల్లె, ప్రతి వాడ, ప్రతి ఇంటి వరకు ప్రభుత్వ సేవలను చేరవేయడం



ప్రజాపాలన ప్రధాన ధ్యేయం అని, ఇది "ప్రజల పాలన" అనే లక్ష్యాన్ని ప్రతిబింబిస్తుంది అన్నారు. ప్రభుత్వ ఉద్యోగంలో చేరిన మొదటి రోజు ఏ విధంగానైతే సమాజ సేవ చేయాలని ఉత్సాహంగా విధులలో చేరామో, అదే ఉత్సాహం చివరి వరకు కొనసాగిస్తూ తెలంగాణ అభివృద్ధి చెందిన రాష్ట్రంగా నిలబెట్టడానికి, మన వంతు కృషి చేయాలని అన్నారు. చివరగా, ఈ ప్రజాపాలన దినోత్సవం ప్రజల కోసం సేవాభావం, సమానత్వం, న్యాయం అనే విలువలను గుర్తు చేస్తుంది అన్నారు.

## టేకులపల్లి మండలంలో ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం

నివాస్ న్యూస్ టేకులపల్లి

మండల కేంద్రంలోని బోడ్ రోడ్డు సెంటర్‌లో బుధవారం తెలంగాణ విమోచన దినోత్సవాన్ని బీజేపీ మండల అధ్యక్షులు తేజవత్ శంభు నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బీజేపీ టీచర్స్ సెల్ జిల్లా కన్వీనర్ వి. హాథిరామ్ నాయక్ మాట్లాడుతూ, "భారతదేశానికి 15 ఆగస్టు 1947న స్వాతంత్ర్యం రాగా, తెలంగాణ ప్రాంతానికి మాత్రం 17 సెప్టెంబర్ 1948న నైజాం నవాబుల పాలన నుండి విముక్తి లభించింది. కేంద్ర హోంమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ గారి కృషి ఫలితంగా భారత సైన్యం 500 సంస్థానాలను విలీనం చేసి, తెలంగాణను భారతదేశంలో కలిపింది'' అని గుర్తుచేశారు. ప్రధానమంత్రి జన్మదినాన్ని పురస్కరించుకుని సులానగర్ వైద్యశాలలో




రోగులకు పండ్లు, బ్రెడ్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు బోడా పుణ్య నాయక్,ద్రవ్‌సింగ్, చుక్కా వెంకటేశ్వర్లు, గిరిజన మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి రాములు నాయక్, సేవా పక్షం జిల్లా నాయకురాలు గంగా, మండల కన్వీనర్ రవి రాథోడ్, మండల ప్రధాన కార్యదర్శి నాగేంద్ర, సురేష్ నాయక్, సత్యం,వెంకటేశ్వర్లు, రాజు, నవీన్, అప్పారావు, రాందాస్, వినోద్, జబ్బర్ తదితరులు పాల్గొన్నారు.

## పి ఎం నరేంద్ర మోడీ 75వ పుట్టినరోజున మొక్కలు నాటిన సింధూర మొక్కనాటి చిన్నారి నైనిక రజువా

'పూల బొకేలు వద్దు.. పచ్చని మొక్కలే ముద్దు: నైనిక



నివాస్ న్యూస్ కొత్తగూడెం

భారత ప్రధాని నరేంద్ర మోడీ 75వ పుట్టినరోజు సందర్భంగా భద్రాద్రి జిల్లా కేంద్రం రామవరంలోని తెలంగాణ క్రీడా ప్రాంగణంలో బుధవారం ప్రకృతి హరిత దీక్షాపరురాలు, సెయింట్ మేరీస్ హైస్కూల్‌లో 6వ తరగతి చదువుతున్న విద్యార్థిని నైనిక రజువా సింధూరం మొక్కను నాటి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నైనిక రజువా మాట్లాడుతూ మన్ కీ బాత్, సింగరేణియన్ కెఎన్ రాజశేఖర్ వద్ద ప్రకృతి హరిత దీక్ష తీసుకున్న నైనిక రజువా "పూల బొకేలు వద్దు.. పచ్చని మొక్కలే ముద్దు" అనే నినాదంతో అధికారులకు, ప్రజాప్రతినిధులకు, బంధుమిత్రులకు మొక్కలను పంపిణీ చేస్తూ, వాటిని నాటించే కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు తెలిపింది. అలాగే నాటిన మొక్కలను సంరక్షించుకోవడం కూడా తన బాధ్యతగానే స్వీకరిస్తానని ప్రకటించింది.

## తెలంగాణగ్రూప్ 1 పరీక్షలపై హైకోర్టుకు టీజీపీఎస్సీ




హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 1 7

గ్రూప్ 1 పరీక్షలపై సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ డివిజన్ బెంచ్‌ను తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పిటీషన్ వేసింది. ఇటీవల సింగిల్ బెంచ్ గ్రూప్ 1 పరీక్షల ఫలితాలను నిలుపదల చేయాలని, తిరిగి రీ కౌంటింగ్ చేయాలని అలా కుదరకపోతే తిరిగి పరీక్షలను నిర్వహించాలని ఆదేశించింది. దీంతో న్యాయస్థానాన్నిఆశ్రయించిన ఎంపిక కాని అభ్యర్థులు హర్ష వ్యక్తం చేయగా, ఎంపికయిన వారు మాత్రం వ్యతిరేకిస్తున్నారు. రీ వెరిఫికేషన్ చేయాలంటే...రీ వెరిఫికేషన్ యూపీఎస్సీలో కూడా ఉండదని, తిరిగి పరీక్షలు నిర్వహించాలన్న డిమాండ్ కూడా వినిపిస్తుంది. ప్రభుత్వం మాత్రం గ్రూప్ 1 పరీక్షలకు సంబంధించి వాల్యుయేషన్ ప్రక్రియలో ఎలాంటి లోపాలు లేవని అభిప్రాయపడుతుంది. ఈ నేపథ్యంలో సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పుపై డివిజనల్ బెంచ్ విచారణ జరిపి ఎలాంటి తీర్పు నిస్తుందన్నది చూడాల్సి ఉంది.

## ఇందకీలాద్రిపై ఈనెల 22 నుంచి అక్టోబర్ 2 వరకు దసరా ఉత్సవాలు



విజయవాడ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 17

దసరా ఉత్సవాలకు మరింత వైభవం పెంచేలా విజయవాడ ఉత్సవ్ వివిధ రంగాల ప్రముఖులు సొసైటీగా ఏర్పడి విజయవాడ ఉత్సవ్ నిర్వహణ గొల్లపూడి దగ్గర విజయవాడ ఎక్స్ పో ఏర్పాటుకు నిర్ణయం...

## విద్యా విధానంలో మార్పులతోనే పేదరిక నిర్మూలన సీఎం రేవంత్ రెడ్డి.




హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 17

పేదరిక నిర్మూలన జరగాలంటే విద్య ఒక్కటే మార్గమని అన్నారు సీఎం రేవంత్ రెడ్డి. తెలంగాణ నూతన విద్యా విధానం సమీక్ష నిర్వహించారు. నూతన విద్యా విధానం పైన విద్యా వేత్తలు,నిపుణులు,యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్లు,ఎంఎల్సీ ల అభిప్రాయాలను తీసుకుంటున్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన.. విద్యా విధానంలో సమూల మార్పులు,ప్రక్షాళన చేస్తామన్నారు. నూతన పాలసీ వల్ల విద్యా విధానంలో మార్పులతో పాటు పేదరిక నిర్మూలన జరగాలన్నారు. గతంలో తెలంగాణ విద్యలో ఉస్మానియా,కాకతీయ యూనివర్సిటీ లు కీలక పాత్ర పోషించాయని చెప్పారు రేవంత్. ఓపెన్ మార్కెట్ కారణంగా అంతర్జాతీయ స్థాయికి మన విద్యా విధానం సరితూగడం లేదన్నారు. ప్రతి సంవత్సరం లక్షా 10 వేల మంది ఇంజనీరింగ్ విద్యార్థులు ఉత్తీర్ణులు అవుతున్నారు . వారిలో 15 శాతం మందికి మాత్రమే ఉద్యోగాలు పొందుతున్నారు. విద్యలో ప్రభుత్వ పాత్ర తగ్గిపోతుంది. విద్యాశాఖకు 21 వేల కోట్లు కేటాయిస్తే అందులో 98 శాతం జీతాలకే ఖర్చు అవుతుంది . విద్యా విధానంలో సమూల మార్పులు తీసుకురావడంమే నా ధ్యేయం. అందుకు కావాల్సిన సలహాలు,సూచనలు ఇవ్వాలి. 73 లక్షల మంది యువతకు మంచి భవిష్యత్తు ఇవ్వాలన్నదే నా లక్ష్యం. దేశ విద్య విధానాన్ని మార్చేలా తెలంగాణ కొత్త విద్యా విధానం ఉండాలి. పిల్లల భవిష్యత్తు కోసం ప్రణాళిక బద్ధంగా పనిచేయాలి. స్కూల్ ఎడ్యుకేషన్ లో లోపాలు ఉన్నాయి. 11 వేల ప్రైవేట్ స్కూల్స్ లో 34 లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారు. 27 వేల ప్రభుత్వ పాఠశాలల్లో 18 లక్షల మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. విద్య కోసం తీసుకునే రుణాలను ఎఫ్ఆర్బీఎం పరిధి నుంచి మినహాయింపు ఇవ్వాలని కేంద్ర ఆర్థిక మంత్రిని కోరాను. 1 నుంచి 12 తరగతుల వరకు సమూల మార్పులు రావాలి. విద్య విషయంలో సమాజానికి మేలు జరుగుతుందంటే రాజకీయంగా ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోవడానికైనా సిద్ధమని అన్నారు సీఎం రేవంత్ రెడ్డి.

## ఏజెన్సీలో "ప్రత్యేక చట్టం" చేయాలి: ఏటిప జిల్లా ప్రధాన కార్యదర్శి నానమాద్రి సత్యనారాయణ



నివాస్ న్యూస్ చర్ల

చర్ల మండల శాఖ ఆధ్వర్యంలో ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ సభ్యత్వ నమోదు మరియు జనరల్ ఫండ్ సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, సత్యనారాయణపురంలో జరిగిన సమావేశంలో భద్రాద్రి జిల్లా ఏటిప జిల్లా ప్రధాన కార్యదర్శి నానమాద్రి సత్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉపాధ్యాయుల సర్వీస్ పరమైన అంశాలను పరిశీలిస్తూ, ఐదో షెడ్యూల్ ప్రాంతంలో ఉద్యోగ నియామకాల కోసం ప్రత్యేక చట్టాన్ని తీసుకురావాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ 1986,2020లను అనుసరించి,ఐదవ షెడ్యూల్ పేరా (2) ప్రకారం ట్రైబల్ అడ్వైజరీ కౌన్సిల్ సమావేశం నిర్వహించి,అసెంబ్లీ ఆమోదంతో "ప్రత్యేక చట్టం" రూపకల్పన చేయాలని కోరారు. గత జీవో ఎంఎస్ నెం.3 ప్రకారం రాష్ట్రవ్యాప్తంగా లోకల్ బాడీ ఉద్యోగులలో 22% రిజర్వేషన్ కూడా సాధించలేదని గుర్తు చేశారు. రాష్ట్రంలోని 610 మండలాల్లో కేవలం 50 మండలాలు మాత్రమే ఏజెన్సీ ప్రాంతానికి చెందినవని,ఈ చిన్న పరిధిలో సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం 50% రిజర్వేషన్ మించలేమని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే కొత్త జీవో ద్వారా ఏజెన్సీ ప్రాంతంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే గిరిజన సంక్షేమ శాఖలో పనిచేస్తున్న గ్రేడ్- భాషా పండితులు,వ్యాయామ ఉపాధ్యాయుల అప్‌గ్రేడేషన్ ప్రక్రియకు ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపాలని, కన్వర్ట్ అయిన ఆశ్రమ పాఠశాలలకు ఉపాధ్యాయ, బోధనేతర సిబ్బంది పోస్టులు మంజూరు చేసి నియామకాలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి సవలం వీరస్వామి,జిల్లా సంయుక్త కార్యదర్శి కొర్స చిట్టిబాబు, మండల అధ్యక్షులు, కార్యదర్శులు శ్యామల రామారావు,తోకల లక్ష్మీపతి, సోయం శేషు,తుర్రం సావిత్రి, సోయం శ్యామ్ కుమార్, కొర్స రాజబాబు,గుండి నాగమణి, మేకల అశోక్, తునికి పాండురాజు, కనితి నవీన్, వెల్దాం పరిషిక రాజు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన సంక్షేమ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించండి

19న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి – టీఎస్ యుటిఎఫ్




నివాస్ న్యూస్ పాల్వంచ

పాల్వంచ ప్రాంతీయ కార్యాల యంలో బుధవారం టీఎస్ యుటిఎఫ్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి బి.రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గిరిజన సంక్షేమ ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీలు,అప్‌గ్రేడేషన్ సమస్యలు ఇంకా పరిష్కారం కాలేదని పేర్కొన్నారు. ఆశ్రమ పాఠశాలల్లో ప్రత్యేక సిబ్బంది కేటాయించడం, ఉపాధ్యాయులను బోధనేతర పనుల నుండి విముక్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యల పరిష్కారం కోసం 19న హైదరాబాద్ మాసబ్ ట్యాంక్‌లో జరగబోయే ధర్నాను జయప్రదం చేయాలని ఉపాధ్యాయులను పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎస్కె. పాషా, మండల అధ్యక్షులు అంబ్రికా జాదవ్, ఎన్. శ్రీనివాస్, ఎం. శ్రీనివాస్, వీటీఆర్ మోహన్ రావు, ములకలపల్లి బాధ్యులు కిషోర్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్త డిస్కం పరిధిలోకి వ్యవసాయ విద్యుత్

**కొత్త డిస్కం పరిధిలోకి వ్యవసాయ విద్యుత్**
**లిఫ్ట్ ఇరిగేషన్, మంచినీటి సరఫరా కరెంట్ కూడా..**
**సీఎం రేవంత్‌కు అధికారుల ప్రతిపాదనలు**
**కేబినెట్ ఆమోదం తర్వాత ముందుకెళ్లాలని సీఎం ఆదేశం**
**ప్రస్తుతమున్న రెండు డిస్కంలను మూడుగా విభజించండి**
**పీపీఏ అలొకేషన్, ఆస్తులు, బకాయిలు, సిబ్బందిని పంచండి**
**డిసెంబర్‌లోగా అండర్ గ్రౌండ్ కేబులింగ్‌కు సమగ్ర ప్రణాళిక**
**రెండున్నరేండ్లలో కోర్ అర్బన్ రీజియన్‌లో పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు**




హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 17 హైదరాబాద్: రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటు చేయనున్న మూడో డిస్కం పరిధిలోకి వ్యవసాయం, మేజర్, మైనర్ లిఫ్ట్ ఇరిగేషన్, గ్రామీణ మంచినీటి సరఫరా, జీహెచ్ఎంసీ పరిధిలో మంచినీటి సరఫరాకు సంబంధించిన విద్యుత్ వినియోగాన్ని తీసుకురానున్నారు. ఈ మేరకు సీఎం రేవంత్రెడ్డికి ఇంధన శాఖ అధికారులు ప్రపోజల్స్ ఇచ్చారు. మంగళవారం హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని నివాసంలో జరిగిన సమావేశంలో కొత్త డిస్కం ఏర్పాటు, అండర్ గ్రౌండ్ విద్యుత్ కేబులింగ్ విధానంపై సీఎంకు అధికారులు పలు ప్రతిపాదనలు అందజేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర కేబినెట్ ఆమోదం అనంతరం కొత్త డిస్కం ఏర్పాటుపై ముందుకెళ్లాలని అధికారులను ఆదేశించారు. అంతలోగా పూర్తిస్థాయి ప్రణాళికను సిద్ధం చేయాలని సూచించారు. ప్రస్తుతమున్న రెండు డిస్కంలను మూడుగా పునర్విభజన చేయాలన్నారు. కొత్త డిస్కంకు సంబంధించి పీపీఏ అలొకేషన్, సిబ్బంది, ఆస్తుల విభజన, బకాయిలు, ఇతర అంశాలపై పలు కీలక సూచనలు చేశారు.

అండర్ గ్రౌండ్ కేబులింగ్‌పై అధ్యయనం..

గ్రేటర్ హైదరాబాద్‌లో అండర్ గ్రౌండ్ విద్యుత్ కేబులింగ్ విధానంపై సీఎంకు అధికారులు పలు ప్రతిపాదనలు అందజేశారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించి డిసెంబర్‌లోగా పూర్తిస్థాయి ప్రణాళికలు రూపొందించాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. వచ్చే రెండున్నరేండ్లలో కోర్ అర్బన్ రీజియన్‌లో అండర్ గ్రౌండ్ కేబులింగ్ పూర్తి చేయాలన్నారు. "కోర్ అర్బన్ రీజియన్‌లో ముందుగా విద్యుత్ సబ్ స్టేషన్లను అప్‌గ్రేడ్ చేయాలి. పవర్ లోడ్ సమస్య తలెత్తకుండా లోడ్ రీప్లేస్మెంట్ చర్యలు చేపట్టాలి. సబ్ స్టేషన్ కెపాసిటీ కంటే ఒక్క కనెక్షన్ కూడా ఎక్కువ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. అవసరమైనచోట సబ్ స్టేషన్ సామర్థ్యాన్ని పెంచుకోవాలి. కోర్ అర్బన్ రీజియన్‌లో ఎక్కడెక్కడ కొత్త విద్యుత్ సబ్ స్టేషన్ల అవసరం ఉందో గుర్తించాలి. అర్బన్ ఏరియాల్లో విద్యుత్ సబ్ స్టేషన్లలో అధునాతన సాంకేతికను ఉపయోగించాలి. కరెంట్‌తో పాటు ఇతర కేబుల్స్‌కు కూడా అండర్ గ్రౌండ్ విధానాన్ని ఉపయోగించుకునేందుకు వీలుగా చర్యలు తీసుకోవాలి. బెంగుళూరుతో పాటు ఇతర రాష్ట్రాల్లో అండర్ గ్రౌండ్ కేబులింగ్ ప్రాజెక్టులను అధ్యయనం చేయాలి' అని సూచించారు. ఈ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, విద్యుత్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్మిట్టల్, ఎస్పీడీసీఎల్ సీఎండీ వరుణ్ రెడ్డి, ఎస్పీడీసీఎల్సీఎండీ ముషారఫ్ ఫారూఖ్ పాల్గొన్నారు.

సోలార్ విద్యుత్‌ను ప్రోత్సహించాలి

రాష్ట్రంలో సోలార్ విద్యుత్ వినియోగాన్ని ప్రోత్సహించాలని అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. ఇందుకు అనుగుణంగా కొత్త పథకాలను, ప్రోత్సాహకాలను ప్రవేశపెట్టాలని సూచించారు. ఈ సందర్భంగా కొండారెడ్డిపల్లిలో పైలట్ ప్రాజెక్టుగా చేపట్టిన 'మోడల్ సోలార్ రూఫ్ టాప్ విలేజ్' పనుల వివరాలను అధికారులు వివరించారు. 'ఇందిరా సోలార్ గిరి జల వికాసం' పథకం ద్వారా రైతులకు సోలార్ పంపుసెట్లను అందించాలని అధికారులకు సీఎం సూచించారు. అలాగే వ్యవసాయ పంపుసెట్లకు కంటైనర్ ఆధారిత సోలార్ ప్యానెళ్లను ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలన్నారు. ఈ విధానం మహిళా రైతులకు అదనపు ఆదాయం అందించడానికి ఉపయోగపడుతుందని అభిప్రాయపడ్డారు. దీనికి అనుగుణంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలలతో పాటు జూనియర్, డిగ్రీ కళాశాలలు వంటి అన్ని ప్రభుత్వ భవనాలపై సోలార్విద్యుత్ఏర్పాటు చేయాలన్నారు. ఇప్పటికే గుర్తించిన ప్రభుత్వ భవనాలు, పాఠశాలల వివరాలను అధికారులు వివరించారు. గ్రీన్ ఎనర్జీ రంగంలో ఎక్కువ పెట్టుబడులను ఆహ్వానించాలని, ఇందుకు అవసరమైన ప్రణాళికలు, బడ్జెట్ అంచనాలను రూపొందించాలని అధికారులను సీఎం ఆదేశించారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నిర్వహణకు సన్నద్ధంగా ఉండాలి జిల్లా ఎన్నికల అధికారి!



హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 17 జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నికను సజావుగా, సమర్థవంతం గా నిర్వహించడానికి వీలుగా నోడల్ అధికారులు సర్వ సన్నద్ధంగా ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి కర్ణన్ ఆదేశించారు. మంగళవారం సాయంత్రం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నిర్వహణ పై జిల్లా ఎన్నికల అధికారి నోడల్ అధికారుల తో ప్రాథమిక సన్నాహక సమావేశం నిర్వహించారు.

మ్యాన్ పవర్, ఈవిఎం, వివి ప్యాట్ రవాణా, శిక్షణ, మెటీరియల్ మేనేజ్మెంట్, ప్రవర్తన నియమావళి, శాంతి భద్రతలు, వల్నరబు లిటీ మ్యాపింగ్, జిల్లా సెక్యూరిటీ ప్లాన్, వ్యయ పర్యవేక్షణ, మీడియా కమ్యూనికేషన్, ఫిర్యాదుల పరిష్కారం, లైవ్ వెబ్ కాస్ట్, ఎస్.ఎం.ఎస్ మానిటరింగ్, కమ్యూనికేషన్ ప్లాన్, స్వీప్ యాక్టివిటీస్, పోలింగ్ కేంద్రాల్లో కనీస సౌకర్యాల కల్పన తదితర అంశాలపై సన్నద్ధతను సంబంధిత నోడల్ అధికారులను కమిషనర్ అడిగి తెలుసుకున్నారు.

జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఓటర్లను మ్యాన్ పవర్ జాబితాలో ఉండకుండా చూడాలన్నారు. జూబ్లీహి ల్స్ నియోజకవర్గం వ్యాప్తం గా ఓటర్ల అవగాహన కార్యక్రమాల కోసం ఈవీఎం, వీ వీ పి ఏ టి లను సిద్ధం చేయాలని సూచించారు. అన్ని పోలింగ్ కేంద్రాలలో కేంద్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం ప్రాథమిక సదుపాయాలు ఉండేలా చూడాలన్నారు.

స్వీప్, కార్యకలాపాలను ముమ్మరం చేయాలని ఆదేశించారు. జోనల్ కమిషనర్లను స్వీప్ కార్యక లాపాల్లో భాగస్వామ్యం చేయాలన్నారు. మీడియా కమ్యూనికేషన్ కోసం మీడియా సెంటర్ ను ఏర్పాటు చేయాలన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం...

నోడల్ అధికారులు తమ విధులు నిర్వర్తించాలని కమిషనర్ తెలిపారు. వారం రోజుల తర్వాత మరోసారి నోడల్ అధికారులతో సమావేశం నిర్వహిస్తానని, నోడల్ అధికారులు తమ సన్నద్ధత ను తెలిపే పవర్ పాయింట్ ప్రజెంటేషన్ తో సమావేశానికి హాజరు కావాలని తెలిపారు

## పెట్టుబడిదారులకు సహకరించేందుకు కార్మిక చట్టాల సవరణ

నివాస్ న్యూస్ ప్రతినిధి

అమరావతి బ్యూరో : రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు ముందుకొచ్చే పెట్టుబడిదారులకు సహకరించేందుకు తాము వంద రోజుల ప్రణాళికను అమలు చేస్తున్నామని విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ తెలిపారు. లండన్‌లోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డైరెక్టర్స్, పాల్‌మాల్ కన్వెన్షన్ వేదికగా రాష్ట్ర ప్రభుత్వం-యుకె బిజినెస్ ఫోరం నిర్వహించిన రోడ్‌షోల్ మంత్రి లోకేష్ పాల్గొన్నారు. టెక్ మహీంద్ర యూరప్ బిజినెస్ హెడ్ హర్షల్ అస్నానీ సంధానకర్తగా వ్యవహరించిన ఈ కార్యక్రమంలో లోకేష్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో కార్మిక సంస్కరణలు, ల్యాండ్ కన్వర్షన్, నాలా ట్యాక్స్ వంటివి సవరించాలని కేంద్ర మంత్రి అశ్వనీ వైష్ణవ్ సూచించగా, తాము 45 రోజుల్లోనే వాటిని పూర్తిచేశామని తెలిపారు. పరిశ్రమల స్థాపనలో ప్రతిబంధకంగా ఉన్న కొన్ని నిబంధనలను సవరిస్తున్నామన్నారు. ఐదుగురు ప్రఖ్యాత పారిశ్రామికవేత్తలతో సలహామండలిని ఏర్పాటు చేశామని చెప్పారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌ను మాటల్లో కాకుండా చేతల్లో చూపుతున్నామని తెలిపారు.